# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 12-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:67 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి 100 విమానాలు రద్దు

భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. దీని ప్రభావంతో, ఆదివారం ఒక్కరోజే దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన సుమారు 100 విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ పరిణామం ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది.




## నేడు భారత్-పాక్ డీజీఎంఓల కీలక చర్చలు




- హాట్ లైన్ లో చర్చించనున్న భారత్-పాక్ డీజీఎంఓలు
- కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు ప్రధాన అజెండా

7

న్యూఢిల్లీ,మే11,(నిజం చెపుతాం) భారత్ మరియు పాకిస్థాన్ దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ల మధ్య సోమవారం (మే 12) కీలక సమావేశం జరగనుంది. ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో కాల్పుల విరమణ ఒప్పందం అమలు, తదనంతర పరిస్థితులపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు.

# మధ్యవర్తిత్వం అవసరం లేదు



- కశ్మీర్ విషయంలో భారత్ దృఢంగా ఉందని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు
- పీవోకే అప్పగించడం తప్ప పాక్‌కు మరో మార్గం లేదు
- పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదన్న మోదీ

న్యూఢిల్లీ,మే11,(నిజం చెపుతాం) పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) విషయంలో భారత వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కుండబద్దలు కొట్టారు. పీవోకేను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన సోమవారం ఢిల్లీలో స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో చర్చలు జరగనున్న తరుణంలో, ఒకరోజు ముందే ఈ అంశంపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండబోదని ప్రపంచానికి తేల్చిచెప్పారు. కశ్మీర్ విషయంలో భారత్ దృఢంగా ఉందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ భేటీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) సహా త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు.

- నేడు భారత్-పాక్ మధ్య కీలక చర్చలు
- ఈ మధ్యాహ్నం మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం
- పాక్ దాడి చేస్తే ప్రతిదాడికి వెనుకాడేది లేదని స్పష్టం చేసిన మోదీ



7

### ఆపరేషన్ సిందూర్ కొనసాగింపు

పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిస్పందించాలని ప్రధాని మోదీ త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "పాకిస్థాన్ ఒక్క తూటా పేలిస్తే, మీరు క్షిపణితో సమాధానం చెప్పండి" అంటూ సాయుధ బలగాలకు ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, పాక్ దుందుడుకు చర్యలకు పాల్పడితే భారత్ దాడులు చేయడం ఖాయమని ప్రధాని హెచ్చరించారు. ఈ మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.



7

## ఉగ్రవాదంపై భారత దృఢ వైఖరికి నిదర్శనం

- పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడులు
- పౌరులకు హాని కలిగించలేదన్న రాజ్ నాథ్
- ఉగ్రవాదంపై భారత దృఢ వైఖరికి నిదర్శనమన్న రాజ్‌నాథ్
- లక్నోలో బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కేంద్రం ప్రారంభం

## టీజీ ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్...

- తెలంగాణ ఎప్ సెట్-2025 ఫలితాలు విడుదల...
- తొలి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులు కైవసం
- ఇంజినీరింగ్‌లో అబ్బాయిలదే హవా
- ఇంజినీరింగ్‌లో పల్లా భరత్‌చంద్రకు, అగ్రికల్చర్-ఫార్మాలో సాకేత్‌రెడ్డికి ప్రథమ ర్యాంకు




7

హైదరాబాద్,మే11,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఎప్‌సెట్) 2025 ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి అధికారులు ఫలితాల వివరాలను వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో ఈ ఏడాది బాలురు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. మొదటి పది ర్యాంకులనూ వారే కైవసం చేసుకోవడం విశేషం. అంతేకాకుండా, ఇంజినీరింగ్‌లో తొలి మూడు అత్యున్నత స్థానాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు దక్కించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర ప్రథమ ర్యాంకు సాధించగా, నంద్యాల జిల్లా కోనాపురం నివాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డి ద్వితీయ ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్ తృతీయ ర్యాంకును కైవసం చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఇక తెలంగాణ విద్యార్థుల్లో, హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్ నాలుగో ర్యాంకు సాధించారు.

## కొనసాగుతున్న ఉద్రిక్తత..

- అమృత్‌సర్‌లో రెడ్ అలెర్ట్
- ప్రజల సౌకర్యార్థం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ
- బయటకు ఎవరూ రావొద్దని, కిటికీల వద్దకు కూడా వెళ్లవద్దని ఆదేశాలు
- మళ్లీ ఆదేశాలు వచ్చే వరకు ఈ నిబంధనలు పాటించాలని సూచన




మే11,(నిజం చెపుతాం) భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకే పరిమితం కావాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని, అయినప్పటికీ రెడ్ అలెర్ట్ కొనసాగుతోందని, రెడ్ అలెర్ట్‌కు సూచనగా సైరన్లు మోగుతాయని, ఇళ్ల నుంచి బయటకు ఎవరూ రావద్దని, కిటికీల వద్దకు కూడా వెళ్లవద్దని ఆదేశాల్లో పేర్కొన్నారు.



## ప్రభుత్వ నిర్ణయాలకు ఉద్యోగులను నిందించొద్దు..

### ఆపరేషన్ సిందూర్: విక్రమ్ మిస్రీపై ట్రోలింగ్‌ను ఖండించిన ఒవైసీ

- పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ప్రకటన తర్వాత మిస్రీ లక్ష్యంగా ట్రోలింగ్
- విదేశాంగ కార్యదర్శి, విక్రమ్ మిస్రీకి అండగా ఒవైసీ

7

హైదరాబాద్,మే11,(నిజం చెపుతాం) భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌ను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఈ పరిణామాలపై ప్రభుత్వ అధికార ప్రతినిధిగా వ్యవహరించిన మిస్రీపై కొందరు విమర్శలకు దిగారు..

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలి

- కాల్పుల విరమణను మొదట ట్రంప్ ప్రకటించారు... దీనిపై చర్చించాలి:
- భారత్-పాక్ కాల్పుల విరమణ
- ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే

7



న్యూఢిల్లీ,మే11,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్–పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం..

## తూటాకు తూటానే సమాధానం ఇవ్వాలి



- ఇవాళ రక్షణ శాఖ అధికారులతో ప్రధాని మోదీ సమావేశం
- పాక్ దాడి చేస్తే మన ప్రతిదాడి శక్తిమంతంగా ఉండాలని స్పష్టీకరణ
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

7

# అమరవీరుడు మురళీనాయక్‌కు లోకేశ్ నివాళి..

- మురళీ నాయక్‌కు భౌతిక కాయాన్ని సందర్శించిన లోకేశ్, మంత్రులు
- మురళి కుటుంబానికి అండగా ఉంటామన్న మంత్రి
- 5 ఎకరాల పొలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. 50 లక్షలు
- మురళి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న మంత్రి

మే11,(నిజం చెపుతాం) దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ భౌతిక కాయానికి మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు. అనంతరం మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఓదార్చారు. మంత్రి లోకేశ్‌తో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు మురళీ నాయక్‌కు నివాళులు అర్పించారు. కాసేపట్లో అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలను ప్రభుత్వం నిర్వహించనుంది.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నకిరేకల్ మే 11( నిజం చెపుతాం) కట్టంగూరు మండలం రామచంద్ర పల్లె గ్రామానికి చెందిన మహేందర్ అమరేందర్ వాళ్ళ నాన్నగారు ఇటీవల మరణించాడు విషయాన్ని తెలుసుకున్న తన స్నేహితులు ఆ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో మే రెడ్డి ప్రవీణ్ రెడ్డి కొమిరిశెట్టి జగన్ ఏసబోయిన నవీన్ కుంభం పవన్ ఘర్షకోటి నాగరాజు ఉపేందర్ నర్సింగ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# పండుతాటి కల్లు మురుసుకుంటా తాగుతాము



తుర్కపల్లి, మే 11(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, దత్తయిపల్లి గ్రామానికి చెందిన కొండం బాలయ్య గౌడ్ వృత్తిపరంగా అదివారం రోజు పండు తాటి కల్లు తీసే భాగంలో తాటి చేటుకు ప్రతేక పూజలు నిర్వహించి,కల్లు తీసి అనాది గా వస్తున్న ఆచారం లో భాగంగా జాంబావ కులానికి మొదటగా ఇచ్చే మర్యాద లో భాగంగా కోట భాస్కర్ ని మరదపూర్వకం తాటి చెట్టు దగ్గరకి పిలుచుకి పండు తాటి(సూరపానకాని)కల్లు తగిపించారు..ఈ సందర్బంగా భాస్కర్ మాట్లాడుతూ తాటి, ఈత కల్లు ప్రతి వ్యక్తి తీసుకోవటం ఆరోగ్య పరంగా చాలా మంచింది అని అన్నారు. గ్రామాలలో ప్రతి వ్యక్తి కల్లు ని మురుసుంటూ తాగుతామని.... అలానే గౌడన్న ఊపిరి ని బిగ పట్టి ఆకాశమంతా ఎత్తునుండి తమ ప్రాణాలు లెక్క చేయకుండా కల్లు తీస్తూ,వృత్తి కాపాడుకుంటూ వారి జీవనని గడుపుతూ ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం ఇచ్చే సూరపానకాని అన్నదిస్తున్నారని,అలాగే మా కులానికి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నటువంటి గౌడ కులస్థులు అందరు బాగుండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు.

# ఆలేరు వరి ధాన్యం కొనగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆర్డీఓ కృష్ణారెడ్డి...



ఆలేరు మే 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో నడిచే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆర్డిఓ కృష్ణారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ పరిశీలించిన అనంతరం ఆర్డీఓ కృష్ణా రెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ తాము తెచ్చిన ధాన్యానికి మద్దతు ధర రూపాయలు క్వింటాల్ కు రూ.2320/- (ఏ గ్రేడ్) మరియు రూ.2300/- (సాధారణ రకం) పొందాలని కోరారు.ఆలేరు మండలములో మొత్తం 10 ధాన్యం కొనుగోలు కేంద్రాల (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 7 మరియు ఎఫ్.పీ.ఓ 3 సెంటర్ల) ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తమ ధాన్యానికి మద్దతు ధరను పొందాలని కోరారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు.ధాన్యం కొనగోలు ప్రక్రియను సాఫీగా మరియు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ భద్రయ్య,ఏఈఓ శివకుమార్,రెవెన్యూ సిబ్బంది కార్తీక్,ధాన్యం కొనగోలు కేంద్రం నిర్వాహకులు స్వామి,నందన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత...



ఆలేరు మే 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన మల్ల విజయ్ అనారోగ్యంతో బాధపడుతూ పక్షవాతం వచ్చి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న 1992 - 93 పదవ తరగతి సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న విజయ్ వద్దకు వెళ్లి పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.తక్షణ సహాయంగా తోటి విద్యార్థులు అంత కలిసి భార్య పద్మ కి తల్లి సరోజన సమక్షంలో రూ.20వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు యేలుగల కుమారస్వామి,పాషికంటి కృష్ణ,బాల లక్ష్మి,నస్రత్,మాధవి,అరుణ,శాంత,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

## -ఎన్. పి.ఆర్.డి. జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్




వలిగొండ మే 11 (నిజం చెపుతాం) వలిగొండ మండల కేంద్రంలోని సుంశాల కమాన్ చౌరస్తాలో దగ్గర ఆదివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంథ్యోదయ రేషన్ కార్డ్స్ ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోటలో వికలాంగులకు ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించి రోజుకు 600 ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కూడా ఎన్పిఆర్డి గా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 16,17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలని మండల వికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల గౌరవ అధ్యక్షులు ఏర్ర బజార్, మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి, మండల నాయకులు ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సలామిటి, ఎదురుగట్ల ఆనంద్ రావు, ఎదురుగట్ల అంజమ్మ, కొమరమ్మ, కాసుల వెంకటేశం తదితరు పాల్గొన్నారు.

# గాడిద దేవుడు ఎప్పుడు అయ్యే...

**- సేనాల పేరుతో అవినీతి, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు:**

**- కేటీఆర్ సేనను ప్రశ్నించిన యుత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగేల రాజు:**





తంగళ్లపల్లి, మే 11, (నిజం చెపుతాం)గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వారు చేసిన తప్పులను కప్పిపుచ్చు కోవడానికి సేనలు ఏర్పాటు చేస్తున్నారన్నా యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగేల రాజు, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన యూత్ కాంగ్రెస్ నేతలు, ఆరు గ్యారంటిలను అమలు చేయడం లేదని మాట్లాడడం హాస్యాస్పదం, ఉచిత విద్యుత్, మహిళలకు ప్రి బస్సు ప్రయాణం, రెండు లక్షల రుణ మాపి వంటివి కాంగ్రెస్ ప్రభుత్వ జనతా, పది సంవత్సరాలు పాలించిన రైతు రుణమాపి చేయనీ మీరు మాట్లాడా సిగ్గుచేటని, రాబోయే కాలంలో మిగితా హామీలను అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా నిరూపించుకుంటాం అని, బీఆర్ఎస్ పెట్టినా, టిఆర్ఎస్ పార్టీనా ఏదో ఒకటి ప్రజలకు చెపితే మంచిది, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరనీ సేనాలా పేరుతో ముందుకొస్తున్నారన్నారు. కేటీఆర్ ను గాడిదతో పోల్చిన మెంగని మనోహర్ కు ఇప్పుడు దేవుడెట్ల అయ్యిండో చెప్పాలి, రాజకీయ పబ్బం కోసం, పైసల్ సంపాదించు కోవడం కోసం సేనలు ఏర్పాటు చేస్తున్నారని, సేనలు ఏర్పాటు చేసిన వాళ్ళే గతంలో ఇసుక మాఫియా, భూ మాపియాలకు పాల్పడటం జరిగింధని, సేనల పేరుతో అదే పంథాను కొనసాగిస్తే ప్రజా ప్రభుత్వంలో నడవదని, పార్టీ ఒకటే తప్ప సేనలు లేవని గతంలో ప్రకటించి ఇప్పుడెందుకు ఏర్పాటు చేస్తున్నారో అర్థం అయుతలేదని, ప్రజా ప్రభుత్వంలో సేనల పేరుతో అవి నీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమములో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్, మండల యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, హుమెన్ రైట్స్ అధ్యక్షుడు గుగ్గిళ్ళ భారత్, సోషల్ మీడియా అధ్యక్షుడు చోటు, సోషల్ మీడియా నియోజకవర్గం అధ్యక్షుడు గుగ్గిల అభినయ్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి, భాను, యోగి, వినోద్, దేవదాస్, ప్రశాంత్, చందు, మణి, తదితరులు పాల్గొన్నారు.

# అడవిపంది దాడిచేసిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు

## - చికిత్స కోసం 108 వాహనం లో ప్రభుత్వ హాస్పిటల్ కి తరలింపు



కొత్తగూడ మండల రిపోర్టర్ మే 11(నిజం న్యూస్)అడవిపంది దాడిచేసిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ నుండి నర్సంపేట వెళ్లే దారిలో గువ్వలబోడు సమీపంలో నర్సంపేటకు వెళుతున్న బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి పై అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న జాటోత్ లక్ష్మి (40) లపై అడవిపంది దాడి చేయగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 సహాయంతో నర్సంపేటలోని ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# పాకాల ఏటిపై చెక్ డాం పై, నిర్మించాలని సిపిఐ నిరాహార దీక్ష




గార్ల, మే 11, నిజం న్యూస్:- మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో పాకాల యేటి వద్ద నిరాహార దీక్ష ఆదివారం నాడు ప్రారంభించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు వచ్చి హామీ ఇచ్చేంతవరకు ఇది కొనసాగుతుందనీ ఒకవేళ ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా స్పందించకపోతే ఈ దీక్షని ఆమరణ నిరాహార దీక్షగా కొనసాగుతుందని తెలియజేస్తున్నట్లూ, గార్ల మండల సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ వివిధ ప్రజా సంఘాల సామాజిక మండల జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

# పుల్యాల వంశీకుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



జయశంకర్ భూపాలపల్లి, మొగుళ్లపల్లి (నిజం చెపుతాం) మే 11: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపెల్లి గ్రామంలో ఆదివారం 'పుల్యాల బలగం' పేరుతో పుల్యాల వంశీకులను ఏకం చేసేందుకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. 'పుల్యాల' బలగం అధ్యక్షుడు పుల్యాల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుల్యాల వంశీయులను ఏకం చేసేందుకు గాను ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. పల్లెటూల్లో పుట్టి పెరిగి ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని అన్నారు. పుల్యాల వంశంలో అనేకమంది ఉన్నత స్థాయికి ఎదిగారని వారు ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రోత్సహించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. ఇప్పటికీ కొన్ని మారుమూల ప్రాంతాల్లో అంటరానితనం ఉందని, దాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు వచ్చాయని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని కోరారు. చదువుతోనే సభ్యత, సంస్కారం పెరుగుతుందని,సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనప్పటికీ సమయాభావం వల్ల పుల్యాల వంశీయులను కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి మరో కార్యక్రమానికి వెళ్లి పోయారు.

**-ఆకట్టుకున్న మిట్టపల్లి పాటలు:**

పర్లపల్లి గ్రామంలో నిర్వహించిన పుల్యాల బలగం కార్యక్రమంలో గేయ రచయిత,నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన మిట్టపల్లి సురేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పుల్యాల వంశీయుల్లో కళాకారులు కూడా ఉన్నారని, అనేక రంగాల్లో వారు ముందుకెళుతున్నట్లు చెప్పారు. అనంతరం స్థానికుల కోరిక మేరకు మిట్టపల్లి సురేందర్ తాను రాసిన పాటలు పాడారు. కార్యక్రమంలో అంతకుముందు కళాకారులు పాడిన పాటలు డబ్బు చప్పుళ్లు స్థానికులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,రచయిత శాఖమూరి రవి,గేయ రచయిత వెన్నెల శ్రీనాథ్,రిటైర్డు ఏసీపీ పుల్యాల రవికుమార్,మడికొండ సిఐ పుల్యాల కిషన్, పుల్యాల మహేందర్, పుల్యాల పెద్ద సాంబయ్య, ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చదువులు నేర్పిన గురువులకు, పూల మాలలతో సన్మానాలు



గార్ల, మే 11, నిజం న్యూస్: - 2001-2002,10, వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విశ్వ శాంతి విద్యాలయం లో ఘనంగా ఆదివారం నాడు నిర్వహించారు. చదువులు నేర్పిన గురువులను పూలమాలు, శాలువాలతో ఘనంగా సన్మా నించి మెమొంటోలు పూర్వ విద్యార్థులు అందించారు. విద్యార్థులు చిన్న నాటి మధుర స్మృతులు నెమరవేసు కుని చిన్న నాటి గుర్తులు నెమరు వేసుకో నైనది. కరస్పాండెంట్స్ వడ్లమూడి దుర్గ ప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, మాదవరావు, రమేష్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాసరావు, మునీర్, సంబంధిత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే...

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 11 నిజం న్యూస్ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాద్ సూర్యపేట 365 జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం బాహెజీ గూడెం గ్రామపంచాయతీలోని భోజ్య తండా, వాగు ఒడ్డు తండా,వెక్కురం తండా యువకులు రాత్రి సమయంలో మరిపెడ బంగ్లాకు వెళు ్తుండగా రెండు బైకులు ఢీకొని గుగులోత్ కార్తీక్ (22),భూక్యా సంతోష్ (19) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన అజ్మీరా సుదీర్ (18) చికిత్స పొందుతూ మరోసటి రోజు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జరిగిన ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.అదే రోజు రాత్రి ఇటుక బట్టీలకు రేగాడి మట్టి తోలుతున్న వాహనాలు తగిలి ఉంటాయని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని మృతుని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే



ను కోరారు..ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బాహెజీ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్,గుగులోత్ రాజు,సుధాకర్,లక్ష్మి నారాయణ,వీర భద్రం,బానురుషి,శ్రీను,డాక్టర్ వేంకన్నా,గండి వీరభద్రం,తొట్టి సత్యం,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

# నర్సంపేట ఇండెల్ మనీ గోల్డ్ లోన్ బ్యాంకుకు బెస్ట్ పరఫార్మెన్స్ అవార్డు

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 11(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణం లో ఉన్న ఇండెల్ మనీ గోల్డ్ లోన్ బ్యాంకు ఆర్థిక సంవత్సరం లో బెస్ట్ పరఫార్మెన్స్ అవార్డు ఎంపికైన సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లో కంపెనీ సి ఈ వో చేతుల మీదుగా అవార్డు తీసుకున్నట్లు మేనేజర్ శ్యామల రాజు ఒక ప్రకటనలో తెలిపారు.అంతే కాకుండా అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కు బెస్ట్ ఎంప్లాయి అవార్డు అందుకున్నారు. స్టేట్ పరఫార్మెన్స్ లో నర్సంపేట ఇండెల్ మనీ ఎంపికైనందుకు సహా ఉద్యోగులు రాజు, రాజు కుమార్, రవళి ల ప్రోత్సాహం తో పాటు మరియు బ్యాంకు కస్టమర్ ల ప్రోత్సాహం మరువ లేనిది అన్నారు. ఈ కార్యక్రమం లో కంపెనీ సి ఈ వో తో పాటు వివిధ రాష్ట్రాల,జిల్లాల ఎంప్లాయిస్ పాల్గొన్నారు.




# నిర్మాణ కార్మికులకు శాపంగా మారనున్న 4 లేబర్ కోడ్స్

హుజూర్ నగర్ మే 11 నిజం చెపుతాం న్యూస్ బడా బాబులకు, కార్పొరేట్లకు ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం హుజూర్నగర్ టౌన్ కార్యాలయంలో హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మొదటి మహాసభ భారతం రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ప్రస్తుతం 26.50లక్షల మంది కార్మికులు పేర్లు నమోదయాయని సుమారు 14 లక్షల మంది కార్మికులు మాత్రమే రెన్యువల్ లో ఉన్నారని, ఆరు లక్షల కోట్ల సెస్సు వసూలైతే కార్మికులకు ఇచ్చింది కేవలం 1500 కోట్లు మాత్రమే అని, కార్మికుల నోట్లో మట్టి కొట్టి 2554 కోట్లు ఇతర పథకాలకు అక్రమంగా మళ్ళించారని బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్లు అడ్డాలపై మౌలిక సదుపాయాలు సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లాంటి పథకాల అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని అన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం 2019-20 లో లేబర్ కోడులను పార్లమెంట్లో ఆమోదింప చేసుకుంది. కానీ కార్మిక వర్గం నుండి బలమైన ప్రతిఘటన ఎదురై కోడ్స్ అమలు కాలేదు. మరలా



ప్రస్తుతం లేబర్ కోడులను అమలు చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి దీటుగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని నిర్మాణరంగా కార్మికులు పెద్ద ఎత్తున ఈ సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాముల ఉపేందర్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులు షేక్ నాగుల మీరా ప్రధాన కార్యదర్శి దండిగల మల్లేష్ కోశాధికారి అమరబోయిన నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు వై శ్రీను, సహాయ కార్యదర్శి గండు సతీష్, సభ్యులుగా కాసారపు నరేష్ కర్నే రవి చక్రాల నాగేశ్వరరావు కొత్తపల్లి శ్రీను అనబత్తుల శ్రీను తురక నరేష్ షేక్ మున్నేర్ ఇంటి నాగరాజు ఎన్నికయ్యారు కార్యక్రమంలో శేషు దుండిగల నారాయణ సీతారాములు నబి షబ్బీర్ వెంకటేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఈఎప్.సెట్ ఫలితాలలో శ్రీవాణి పూర్వ విద్యార్థుల విజయకేతనం....

**- అగ్రికల్చర్ ఫార్మసీ విభాగంలో దొంతి రెడ్డి శరణ్ జీత్ రెడ్డి 1236వ ర్యాంకు సాధించారు.**

నేరేడుచర్ల మే,11(నిజం చెపుతాం న్యూస్):తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ( ఈఎప్ సెట్ )ఫలితాలలో స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పూర్వ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ కొణతం. సీతారా%శీ%రెడ్డి ఎంబీఏ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్



ఫార్మసీ విభాగంలో దొంతిరెడ్డి.శరణ్ జీత్ రెడ్డి స్టేట్ 1236వ ర్యాంకు, మందడపు కుసుమచందన 13283 వ ర్యాంక్ ను, అలాగే ఇంజనీరింగ్ విభాగంలో బి ఉదయశ్రీ 7041 వ ర్యాంక్ ను, తాళ్ల కీర్తన 11839 వ ర్యాంక్ ను సాధించి శ్రీవాణి యొక్క ప్రతిష్టను ఇనుముడింప చేశారన్నారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగుల రజక సంఘం జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ ఎన్నిక

నేరేడుచర్ల, మే 11/నిజం చెపుతాం న్యూస్: సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పగిళ్ళ హుస్సేన్ను నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నల్లగొండ ఎక్సైజ్ ఎస్ఐ ఖమ్మంపాటి విజయ్కుమార్, నిమ్మల సైదులు ఆధ్వర్యంలో ఘనంగా శాలవాలతో సత్కరించారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ రజక ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మేడారం గ్రామం మాజీ వార్డు సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిబిరాలు...






**- జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలలోనిర్వహణ.**
**- విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ.**

నేరేడుచర్ల, మే 11/ (నిజం చెపుతాంన్యూస్): రాష్ట్ర విద్యాశాఖ ఆదే శాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలల్లో ఈ నెల 10 నుంచి 24వ తేదీ వరకు వేసవి శిబిరాలను నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 50 పాఠశాలల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో ఇప్పటికే కొన్నింట్లో ముందుగానే శిక్షణలు ప్రారంభం. కాగా, మరికొన్ని చోట్ల ప్రారంభించాల్సి ఉంది. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఈ శిబిరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాలు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల విద్యా ర్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాలల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా గ్రామీణ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మండల కేంద్రాల్లో వేసవి శిబిరాలు ఏర్పాటు చేయ డంతో ప్రయోజనం చేకూరనుంది.

## ఉదయం 8 గంటల నుంచి...

జిల్లాలోని 50 ప్రభుత్వ ఉన్నత పాఠశా లల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరాలను నిర్వహిస్తారు. ఒక్కో పాఠశాలలో కనీసం వంద మంది చొప్పున ఐదు వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించి దానికి అను గుణంగా నిర్వహిస్తున్నారు. ఒక్కో కేంద్రంలో నలుగురు శిక్షకుల సాయంతో కనీసం నాలుగు అంశాల్లో అవగాహన కల్పించాల్సి ఉంటుంది. శిక్షణ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వనుండగా, శిక్షకులకు గౌరవ వేతనం అందిస్తారు.

## ప్రవేశాలు ఇలా...

శిబిరాల్లో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు. ఆధార్ కార్డు, పాఠశాల వివరాలతో హాజరైతే ప్రవేశం కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్లో విద్యార్థులకు క్యారమ్స్, చెస్లో శిక్షణ ఇస్తున్న శిక్షకులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు సమాచారం ఇస్తున్నారు.

## శిక్షణ అంశాలు...

మండల కేంద్రాల్లో వనరులు, శిక్షకులు సహా ఇతర అంశాలను పరిగణనలోకి తీసు కొని శిక్షణ అంశాలను ఎంపిక చేశారు. చద రంగం, క్యారమ్స్, స్కిప్పింగ్, వైకుంఠపాళి తదితర ఆటలే కాక డ్రాయింగ్, పెయింటింగ్, కాగితాలతో బొమ్మలు తయారు చేయడంపై శిక్షణ ఉంటుంది. అంతేకాక చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలు, కర్రసాము, యోగా, నృత్యం, సంగీతం, స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ బేసిక్స్, క్రీడలు,గేమ్స్, ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పిస్తారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇన్ని కొర్రీలు ఎందుకు

**- సిపిఐ నేత ధనుంజయ నాయుడు.**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, మే11(నిజం చెపుతాం న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇన్ని కొర్రీలు ఎందుకు పెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రశ్నించారు.ఆదివారం నాడు ఆయన పట్టణ సిపిఐ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లను కేటాయిస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించిన గృహ నిర్మాణశాఖ మంత్రి, ఇళ్ల ఎంపికలో లేనిపోని నిబంధనలు పెడుతున్నారని, 400 నుంచి 600 చదరపు అడుగుల మేరకే ఇంటి నిర్మాణం జరపాలని అంతకుమించి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులు అని, నిర్ణయించడం ఇబ్బందికరమని ఎన్నికల సందర్భంగా మాత్రం ఖాళీ స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు 400 నుంచి 600 చదరపు అడుగుల మేరకే ఉండాలని నిర్ణయించడం సరైన పద్ధతి కాదు అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ను మహిళల పేరుతో ఎంపిక చేస్తున్నారని అయితే ఆమె తల్లిదండ్రుల ఆధార్ కార్డు వివరాలు అడుగుతున్నారని 2006 కంటే ముందు ఆధార్ కార్డులు లేవని 2006 కంటే ముందే చనిపోయిన వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డు వివరాలు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు,అర్హులందరికీ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తావని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు రాజకీయజోక్యంచేసుకుంటున్నారని ఇది తగదు అని, నేరేడు చర్ల మండలంలో పలు గ్రామాల్లో ఒక ఇంటికి మూడు నుంచి ఐదువేల రూపాయలు పంచాయతీ కార్యదర్శులు వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, నిరూపిస్తానికి తమ పార్టీ గ్రామ కార్యదర్శులు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ విచారణ జరిపించాలని ఆయన కోరారు.సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, యువజన నాయకులు కొమర్రాజు వెంకట్ ఉన్నారు.

# గరిడేపల్లి మండలం పెయింటర్స్ నూతన కమిటీ ఎన్నిక

గరిడేపల్లి మే 11(నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడుగా దూరే వినోద్, ఉపాధ్యక్షుడిగా మచ్చ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గా చింతమల్ల జయరాజ్, కోశాధికారిగా లతీఫ్ పాషా నీ కమిటీ సభ్యులుగా లింగయ్య, వెంకటేష్, విజయ్, ప్రదీప్, రవి, మట్టయ్య, సతీష్, జానీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ యూనియన్, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఎస్ కే రఫీ, తిరపయ్య, పిట్ట వెంకటేష్, నందిపాటి అరవింద్, బిల్లా రాము, ఆలంపల్లి శేఖర్, పిట్ట గోపి, రామాంజి, శ్రీను, వెంకన్న, వీరస్వామి, మట్టయ్య, మురళి, వినోద్, వంశీ, మహేష్, చింటూ,




ప్రేమ్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వెల్లు విరిసిన ఆనందం

మాడ్గుల మే 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 2000 -2001 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10 వతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సింగం సుధాకర్,కామోజీ తిరుపతయ్య,గునుగంటి పవన్,బావండ్లపల్లి నరసింహ,కొండల్,శ్రావణ్ కుమార్, వాహాబ్,మొగిళ్ళ కృష్ణయ్య,యశోద,అరుణ,విజయలక్ష్మి, మమత ల ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆటపాటలతో ఆనందంగా ఉదయం నుండి



సాయంత్రం వరకు గడిపారు. అంతకుముందు తమతో విద్యను అభ్యసించి స్వర్గస్తులైన తోటి విద్యార్థులకు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులైన సూదిని మల్లారెడ్డి,గుర్రం భద్రయ్య, దేవయ్య,చంద్రయ్య,లక్ష్మీనరసింహ్మా రావు,రవి,బీసీ హాస్టల్ వార్డెన్ బాబురావు లను ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. అదేవిధంగా జ్ఞాపకాలను పదిల పరుచుకుని ఓ సిని గేయ రచయిత రాసిన పాట చందంగా వీడలేమని వీడిపోమని బరువైన హృదయాలతో తమ తమ గ్రామాలకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో 115 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నట్టు సింగం సుధాకర్,కామోజీ తిరుపతయ్యలు తెలిపారు.

# నూతన వధూవరులకు చిరుకానుక...



పాలేరు, మే 11 ( నిజం చెపుతాం న్యూస్ మంగాపురం తండా లో పలు వివాహ వేడుకలకు హాజరైన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.నేలకొండపల్లి మండలం మంగాపురం తండాలో దీరావత్ బాలాజీ-శాంతి,శ్యామల కుమారుడు గోపి-నందిని ల వివాహ వేడుకకు హాజరై వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి అక్షింతలు వేసి ఆశీర్వదించిన రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవింద రావు, నల్లాని మల్లిఖార్జున్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన...



పాలేరు, మే 11 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం, శంకరగిరి తండా గ్రామంలో గ్రామ పెద్దలు మరియు ప్రజల సహాయ సహకారాలతో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఘనంగా జరిగించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు ఈ గ్రామము మరియు పరిసరాల గ్రామాల నుండి ఈ కార్యక్రమం కి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృపాకటాక్షములు ప్రతి ఒక్కరికి ఉంటాయని ఈ కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఎలాంటి అవాంతర మైన సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, గ్రామ మాజీ సర్పంచ్, మరియు గ్రామ పెద్దలు, బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు..

## - నిరుపేద మాతృమూర్తులకు చీరలు పంపిణీ




భద్రాచలం మే 11( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పలువురు పేద మాతృమూర్తులను గుర్తించి వారిని సత్కరించి చీరలను పంపిణీ చేశారు. అనంతరం దిశ ప్రొటెక్షన్ కార్యాలయంలో కేకును కట్ చేసి మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ సృష్టికి మూలమైన మాతృమూర్తులను గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస ధర్మం అని అన్నారు. నవ మాసాలు మోసి జన్మనించడమే కాకుండా సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తల్లి చేయని శ్రమ ఉండదని అటువంటి మాత్రం మూర్తులను కడవరకు పూజించడంతోనే మానవ జన్మ పరిపూర్ణమవుతుందని అన్నారు. ఎంతోమంది మాతృమూర్తులు ఆదరణ లేక ఆశ్రమాలలో తమ వృద్ధాప్యాన్ని గడిపోవటం దురదృష్టకరమని తల్లితండ్రులను వృద్ధాశ్రమాలలో చేర్పించే ప్రతి ఒక్కరు భవిష్యత్తులో వారు కూడా అటువంటి అనుభవాలే ఎదుర్కొంటారని అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలతో పాటు మాతృ దినోత్సవ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆమె స్పష్టం చేశారు. జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా భద్రాచలంలో నిరుపేద మాతృమూర్తులకు చీరల పంపిణీ కూడా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్రవంతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 11(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన మమ్మద్ సలముద్దీన్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వార మంజూరైన 60, 000రూపాయల చెక్కును ఆదివారం లబ్ధి దారులకు అందచేశారు.నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన సాయమ్మ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వార మంజూరైన 18,000 రూపాయలు చెక్కులను అందచేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి తో పాటు మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్,రంచంద్రపాటెల్, శ్రీనివాస్ గౌడ్,లింగా గౌడ్, రాజ గౌడ్, అంబాదాస్ గౌడ్, హన్మా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దళితరత్న సక్కి సురేష్‌కు సన్మానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దళిత రత్న సక్కి సురేష్ కు సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, నాయకులు కంజర. భూమయ్య, వై. ఓమయ్యలు మాట్లాడుతూ దళితరత్న అవార్డు గ్రహీత సక్కి. సురేష్ దళితుల కోసం, బహుజనుల కోసం మరింత కృషి చేయాలన్నారు.

# ఆదివాసి విద్య కుసుమం జ్యోతిర్మయి...

## - ఏజెన్సీ "విద్యా జ్యోతి"ర్మయి కి అభినందనల వేలువ




భద్రాచలం మే 11 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏజెన్సీ మారు మూల ప్రాంతమైన చర్లలో ప్రాథమిక విద్యను అభ్యసించి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సంపాదించిన ఆదివాసి విద్య కుసుమం ఈసం జ్యోతిర్మయి కి అభినందనల వెల్లువ కొనసాగుతుంది. పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఈసం అనంతయ్య జగన్మోహిని ల కుమార్తె అయిన జ్యోతిర్మయి మొదటి నుండి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇంటర్ డిగ్రీ లను పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేయడంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీలోనే ఫిజిక్స్ పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తో పాటు భద్రాచలం ఏజెన్సీకే విద్యా జ్యోతి గా నిలిచారు.ఆదివాసి కుటుంబంలో జన్మించిన జ్యోతిర్మయి చిన్ననాటి నుండే తన కలను సాకారం చేసుకునేందుకు విద్యనే ప్రధాన ఆయుధంగా చేసుకొని తండ్రి అనంతయ్య సలహాలు సూచనలతో పాటు తల్లి జగన్మోహిని ప్రోత్సాహంతో నిరంతరం విద్య పైనే దృష్టి సారిస్తూ నేడు డాక్టరేట్ సాధించి విద్యకు పేదరికం అడ్డురాదని నిరూపించారువిద్యా జ్యోతి"ర్మయికి అభినందనల వెల్లువ.ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన జ్యోతిర్మయిని భద్రాచలంలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు పలురు ప్రముఖులు అభినందించి సత్కరిస్తున్నారు. ఆదివారం ప్రభా శంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ జివిఎస్ శంకర్రావు పట్టణంలోని భగవాన్ సూపర్ మార్కెట్ ఆవరణలో జ్యోతిర్మయిని ఘనంగా సన్మానించి ఆమె తల్లిదండ్రులైన అనంతయ్య జగన్మోహినిలను సత్కరించారు. ఈ సందర్భంగా జివిఎస్ శంకర్రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్య ను అభ్యసించి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసిన ఆదివాసి విద్య ఆణిముత్యం జ్యోతిర్మయి అని కొని ఆడారు. ఆడపిల్లలకు అవకాశం కలిపిస్తే సాధించలేనిది ఏమీ లేదని జ్యోతిర్మయి మరోసారి నిరూపించారని అన్నారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వహించే వారికి 24 గంటలు 365 రోజులు పని ఒత్తిడి అధికంగా ఉండటంతో కుటుంబానికి సమయం పూర్తిస్థాయిలో కేటాయించే అవకాశం తక్కువగా ఉంటుందని అయినప్పటికీ అనంతయ్య తన కుమార్తెను ఉన్నత స్థాయిలో చూడాలని లక్ష్యంతో తనకు కావలసిన సలహాలు సూచనలు అందిస్తూ ప్రోత్సహించారని తల్లి జగన్మోహిని సైతం అనునిత్యం కూతురుకి కావలసిన సహకారాన్ని అందిస్తూ జ్యోతిర్మయి విజయంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. మాతృ దినోత్సవ సందర్భంగా జ్యోతిర్మయి వంటి విద్యావేత్తలను సన్మానించడం గర్వకరమని జ్యోతిర్మయి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి భద్రాచలం ఏజెన్సీకి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ కానిస్టేబుల్ కవి ప్రసాద్ పాల్గొని జ్యోతిర్మయిని అభినందించారు.

# అంగరంగ వైభవంగా భూలక్ష్మి దేవి జాతర...



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 11(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఆదివారం భూలక్ష్మి దేవి జాతర అంగరంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో, సమస్త తుర్కపల్లి గ్రామ భక్తులు,ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆదివారము రోజు ఉదయం 5 గంటలకు అభిషేకం అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు చేపట్టారు పూజలో పాల్గొన్నవారు ఏల్గోయి గ్రామ పెద్దలు తుర్కపల్లి గ్రామానికి చెందిన నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కుమ్మరి. శ్రవంతి పరమేశ్వర్ ,శ్రీపద్రావు దేశ్ముఖ్ , నిఖిల్ రావు లు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన సంజీవరావు శర్మ, ప్రవీణ్ పంతులు,ఆలయ పూజారులు పలు గ్రామాలనుండి వచ్చిన భక్తులు భులక్ష్మి దేవి పూజ కార్యక్రమం లో పాల్గొని పూజా నిర్వహించారు.భక్తులు ఓడి బియ్యం, నైవేద్యం సమర్పించారు భూలక్ష్మి దేవి అమ్మవారిని దర్శించుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రధనార్చకులు ఆయన వెంట రమేష్ చౌహాన్,డాక్టర్ విఠల్, ఈశ్వరప్ప,బోయిని దామోదర్, బొయిని రఘునాథ్ , బొయిని రాజశేఖర్, ఎమ్మెల్యే గారిని సన్మానించారు .మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి భూలక్ష్మి దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట కుమ్మరి.పరమేశ్వర్,మాజీ సర్పంచ్, ఎల్గోయ మాజీ సర్పంచ్ విఠల్ రావు పాటేల్,చింటు నరేష్ గౌడ్,భూమయ్య, గోవిందు తుకారాం, విఠల్ గౌడ్ తదిరులు పాల్గొని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారిని సన్మానించారు.ఆదివారము సాయంత్రం 5 గంటలకు భూలక్ష్మి దేవి ఆలయ ప్రాంగణం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన లో పాల్గొన్న బండ్లు ఏల్గోయి,కామారెడ్డి జిల్లా పిట్లం మండలం ర్మారం,పోచాపూర్,తుర్కపల్లి,తుర్కపల్లి తండ గ్రామాలకు చెందిన ఎడ్ల బండ్లు, సుమారు గా 150 ఎడ్ల బండ్లు 40 ట్రాక్టర్ లు ప్రదక్షణలో పాల్గొని ఘనంగా నిర్వహించారు భూలక్ష్మి దేవి జాతర మహోత్సవం లో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 9 గంటలకు బోనాల ప్రదర్శన అనంతరం భజన కీర్తనలు ఉంటాయి సోమవారం ఉదయం పాచి బండ్ల ప్రదర్శన ఊరేగింపు , అన్నదాన కార్యక్రమం సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించానున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశామన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్ లో ఎస్ కే యం జిల్లా కమిటీ సమావేశం కంజర భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్, జిల్లా ఇంఛార్జ్ వి, ప్రభాకర్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి, ఆదానీ అంబానీలకు అప్పజెప్పాలన చూస్తుందన్నారు. ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపు మేరకు 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలన్నారు.

# అరుణోదయ అడహక్ కమిటీ నియామకం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలోని కోటగల్లీలోని ఎన్. ఆర్. భవన్ ఆఫీసులో అరుణోదయ నిజామాబాద్ జిల్లా ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ సమావేశానికి హాజరై మాట్లాడుతూ, కలలు మనిషిని ఆలోచింపజేస్తాయనీ, ఇప్పుడున్న పరిస్థితులకు తగ్గట్టుగా నూతన పాటలను రాసి పాడే విధంగా కళాకారులు కృషి చేయాలన్నారు. తాత్కాలికంగా అరుణోదయ కళాకారుల అడహక్ కమిటీ ఏర్పాటు చేశారు.

# పాలిటెక్నిక్ పరీక్షకు సెక్షన్ 163 అమలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11 (నిజం చెపుతాం):- ఈనెల 13న జరిగే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష - 2025 ప్రవేశం కోసం నిజామాబాద్ జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్-163 సెక్షన్ అమలులో ఉంటుందని సీపీ పోతరాజు సాయి చైతన్య అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1: 30 గంటల వరకు 16 పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛానియ సంఘటనలు జరగకుండా ముందస్తుగా నిషేధిత ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అండర్ సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కణేంద్రాల వద్ద గుమి కూడరాదన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## దత్తగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11 (నిజం చెపుతాం):- ఇండియా - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత త్రివిధ దళాల సైన్యానికి మనోధైర్యం ప్రసాదించాలని, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. మల్లారం దత్త గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యుద్ధంలో భారత్ సైన్యనికి, భారత భూబాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలన్నారు.

## కాల్పుల విరమణ జాతీయ భద్రతకు సంబంధించింది: అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 11 (నిజం చెపుతాం):- భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై ఎంపీ ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ ప్రజలు కూడా శాంతి కోరుకుంటున్నారని, కాల్పుల విరమణ అనేది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమంటూ పేర్కొన్నారు. త్వరలో అన్ని వివరాలు తెలుస్తాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ వెల్లడించారు. అయితే తాజాగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## యుద్ధ వీరుడు మురళి నాయక్ కు ఘన నివాళి..



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే 11: రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో భారత్- పాక్ యుద్ధంలో జమ్మూ కాశ్మీర్లో విధినిర్వహణలో ప్రాణాలు వదిలిన యువతేజం మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ 2022 నవంబర్లో దేశానికి సేవ చేయాలనే తలంపుతో భారత సైన్యంలో చేరిన మురళి నాయక్ దేశభద్రతలలో తన ప్రాణాలను పణంగా పెట్టి అమరుడయ్యారని అన్నారు. దేశభద్రతకై ఆయన చేసిన త్యాగం ఎనలేనిదని ప్రసాద్ నాయుడు తెలిపారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,ఓం నమశ్శివాయ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అపరి శుభ్రంగా దేవస్థానం ప్రహరీ గోడ...

**- ప్రహరీ గోడకు వాణిజ్య బోర్డులు**
**- పట్టించుకోని అధికారులు**

మచిలీపట్నం,మే11,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.దేవాదాయ, ధర్మాదాయ శాఖ లో వింత పరిస్థితి నెలకొంది.అదేమీ టంటే,ఆదాయం పుష్కలంగా ఉన్న దేవాలయాలకు,ఆదాయం చాలా తక్కువ ఉన్న దేవాలయాలకు మధ్య అభివృద్ధి విషయంలో వ్యత్యాసం కనపడుతోంది.ఆదాయం వున్నదేవాలయాలపై దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎక్కువ శ్రద్ధ కనపరుస్తూ,ఆదాయం తక్కువ ఉన్న దేవాలయాలపై మాత్రం చిన్న చూపు చూస్తోంది.అలాగే దేవస్తానాల అధికారులు కూడా తమ విధి నిర్వహణలో కూడా అన్ని దేవాలయాలకు ఒకే మాదిరిగా చూడటం లేదన్న విమర్శలు ఎప్పటి నుండో వినిపిస్తున్నాయి.ఇందులో ఎంతో కొంత వాస్తవం లేకపోలేదు.కొంతమంది కార్యనిర్వాహక అధికారులకు పెద్ద దేవాలయాల భాధ్యతలు ఉంటే,మరికొందరికి చిన్న దేవాలయాల భాధ్యతలు వుంటున్నాయి.సమస్య ఏమి టంటే చిన్న దేవాలయాలను కొందరు అధికారులు పట్టించు కోవటంలేదు.ఎందుకటే వాటికి వచ్చే ఆదాయం.అంతంత మాత్రమే.దానితో కొన్ని దేవాలయాలు అభివృద్ధికి నోచుకోవటంలేదు. అభివృద్ధి సంగతి అటుంచితే,కనీసం దేవాలయాలను పరిశుభ్రంగా వుంచుదామన్న ధ్యాస ఏమాత్రం ఉండటంలేదు.అటువంటి పరిస్థితే మచిలీపట్నం బట్టాయిపేటలో వేంచేసి యున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం.గత మెంతో ఘనం, వర్తమానం దయనీయం అన్న సామెత లాగ ఈ దేవస్థానం పరిస్థితి నెలకొంది.అభివృద్ధి సంగతి,దేవస్థానం చరిత్ర గురించి,దేవస్థానం ఆస్తులగురించి పక్కన పెడితే ,అసలు దేవస్థానం ఎలావుందీ అన్న విషయాన్ని దేవస్థానం అధికారులు పట్టించుకోవటం లేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దేవస్థానం ప్రాంగణం అంతంత మాత్రంగానే శుభ్రతగా ఉంటోందని భక్తులు ఎప్పటినుండో ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని అటుంచితే ,ప్రహరీ గోడకు ఆనుకొని కొన్ని బడ్డీ కోట్లు వెలిశాయి.వీటిని తొలగించటానికి కూడా దేవస్థానం అధికారి ప్రయత్నించకపోవడం పట్ల భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.దానికి తోడు చిరు వ్యాపారస్తులు వాణిజ్య బోర్డులు సైతం దేవస్థానం ప్రహరీ గోడకు ఏర్పాటు చేసుకోవటం .తమ వ్యాపారానికి సంబంధించిన పని ముట్లు,సామగ్రిని సైతం దేవస్థానం ప్రహరీ గొడపై పెట్టుకోవడం మరీ విశేషం.దేవస్థానం అంటే కేవలం లోపలి ప్రాంతం శుభ్రంగా ఉంచుకుంటే సరిపోతుందా,ప్రహరీ చుట్టూ పరిశుభ్రంగా వుంచక్కర లేదా అన్న అనుమానాలు తలెత్తక మానవు.కానీ దేవస్థానానికి అధికారిగా ఎవరు వున్నారో సదరు అధికారి దేవస్థానాన్ని పట్టించుకోరా అంటే సరైన సమాధానం




వినపడదు.దేవస్థానం అధికారి సక్రమంగా ఉంటే దేవస్థానం పరిస్థితి ఇలా ఎందుకు వుంటుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆదాయాలు ఉంటే వ,లేకపోతే మరో లెక్కన అధికారులు వుంటున్నారని భక్తులు మండి పడుతున్నారు.చివరకు దేవస్థానం ప్రహరీ గోడ వాణిజ్య బోర్డులకు నిలయంగా మారినా,అడ్డమైన సామాన్లు గోడపై వుంచినా పట్టించుకోవటం లేదని నిరశన వ్యక్తం చేస్తున్నారు.అధికారి నిర్లక్ష్యం దేవస్థానం పవిత్రతకు శాపంగా మారుతోందని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో స్పందించి దేవస్థానం పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## భారత్ పాకిస్తాన్ యుద్ధ వాతావరణం కారణంగా పళని క్షేత్రంలో పూజలు

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 11:భారత్ పాకిస్తాను యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశ ప్రజలు సురక్షితంగా ఉండాలని, దేశ త్రివిధ దళాలకు దైవ శక్తి ఉండాలని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ పిలుపు మేరకు కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో జన సేన నాయకులు, జనసేన సైనికులు పళని క్షేత్రంలో ప్రత్యేక పూజలకు కాకినాడ నుండి పయనమయ్యారు. వాహనాలకు రూరల్ మ్మెల్యే పంతం నానాజీ జెండా ఊపి భారత మాతాకి జై అనే నినాదాలతో యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మీడియా తో మాట్లాడుతూ జనసేన నాయకులు,జన సైనికులు బస్, కారు, ట్రైన్ ల లో పళని క్షేత్రానికి యాత్రగా బయలు దేరారు అని, మంగళవారం పళని క్షేత్రం కి చేరుకొని దేశ పౌరులకు, సాయుధ దళాలకు అండగా దేవుడి ఆశీసులు ఉండాలని కోరుతూ పూజలు నిర్వహిస్తామని తెలిపారు. మన దేశం ఆర్థికంగా, సైనిక శక్తిగా దృఢంగా ఉన్నా



దేవుడి ఆశీస్సులు కూడా మెండుగా ఉండాలనే ఉద్దేశ్యంతో మా అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాన్ పిలుపు మేరకు వివిధ పుణ్య క్షేత్రాల్లో పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్రిక్త వాతావరణం మధ్య విధులు నిర్వహిస్తున్న సైనికులకు అండగా యావత్ దేశ



ప్రజలు అందరూ అండగా ఉన్నామని తెలిపారు.... ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు..

## అడబాల ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం..





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే 11 :- రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తల్లికి మించిన దైవం లేదని, నవ మాసాలు మోసి జన్మనిచ్చిన దైవం అమ్మ అని అన్నారు. ఆమె త్యాగాలకు విలువ కట్టలేమని అన్నారు. కుటుంబ పోషణ , ఉజ్వల భవిష్యత్తు కోసం జీవితాంతం పరితపించే తల్లిని మించిన దైవం లేదని ప్రతి ఒక్కరు అమ్మ రుణం తీర్చుకోవలసిన అవసరం ఉందని అన్నారు. తల్లి నుండి లభించే జ్ఞానమే ఉత్తమమైందని అన్నారు. తల్లిని మించిన గురువు లేరన్నారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ సమకూర్చిన నూతన వస్త్రాలను పిల్లలచే తల్లులకు కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, కొమ్మూరి శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, అడబాల సత్యనారాయణ, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు డిసిసి బ్యాంక్ అధ్యక్షుడిగా తుమ్మల



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మే 11: - తూర్పుగోదావరి జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా తుమ్మల రామస్వామి (బాబు)నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేసింది. తుమ్మల బాబు ప్రస్తుతం కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడుగాను, కాకినాడ అభివృద్ధి మండలి (కుడా) అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా డిసిసి బ్యాంక్ అధ్యక్షుడితో ఆయన మూడు పదవులను నిర్వహించనున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి తుమ్మల కీలకంగా వ్యవహరించారు. దాంతో ఆయనను జనసేన పార్టీ అధిష్టానం గుర్తించి కాకినాడ జిల్లా అధ్యక్షుడు గాను కుడా చైర్మన్తో పాటు ప్రస్తుతం డీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవులను కట్టబెట్టింది. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఈ బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు.

## ది గోదావరి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా గ్రంధి నారాయణరావు ఏకగ్రీవం...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 11 :-ది గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ కాకినాడ ఈరోజు పెద్ది రత్నాజీ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షునిగా గ్రంధి నారాయణరావు( బాబ్జి ) ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్గా ప్రముఖ న్యాయవాది బచ్చు రాజేష్ మరియు పైడా భవాని ప్రసాద్ ఎలక్షన్ అధికారులుగా వ్యవహరించడం జరిగింది. నూతన కార్యదర్శిగా పసుమర్తి కాశీ కోశాధికారిగా గుర్రం సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ గా దేగల రమేష్ ను గ్రంధి నారాయణ రావు నామినేట్ చేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో శ్రీ దాసరి సాయి కృష్ణ శ్రీనూలు పూర్ణయ్య, శ్రీగమిని సత్యం, శ్రీబోగవిల్లి శ్రీరామారావు, శ్రీదేగల రమేష్ మరియు చాంబర్ సభ్యులు, వ్యాపార వర్తక ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## మే 15 నుంచి వాట్సాప్‌లో రేషన్ కార్డు దరఖాస్తు: మంత్రి నాదెండ్ల

రాష్ట్రంలో పౌర సరఫరాల సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. నూతన రైస్ కార్డుల జారీతో పాటు ఇతర ఆరు రకాల అనుబంధ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సేవలను ఇప్పటికే 72,519 మంది వినియోగించుకున్నారని, మే 15వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ విధానం ద్వారా కూడా ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.గుంటూరు జిల్లా తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ నుంచి నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, కుటుంబ సభ్యుల చేర్పులు, తొలగింపులు, కార్డుల సరెండర్ వంటి ఆరు రకాల సేవలు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుబాటులోకి వచ్చాయని ఆయన వివరించారు. త్వరలో, అంటే మే 15 నుంచి, 95523 00009 నంబర్కు వాట్సాప్ లో "%ఎవశ్రీశ్రీశీ%" అని సందేశం పంపడం ద్వారా కూడా ఈ సేవలను పొందవచ్చని మంత్రి తెలిపారు. అంతేకాకుండా, జూన్ మాసంలో అర్హులైన వారందరికీ ఉచితంగా స్మార్ట్ కార్డుల రూపంలో

## పాక్ పై పక్కా ఆధారాలతో ఐరాసకు బృందాన్ని పంపిస్తున్న భారత్

ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ప్రపంచం ముందు మరోసారి ఎండగట్టేందుకు భారత్ సిద్ధమైంది. ముఖ్యంగా కశ్మీర్‌లో హింసకు పాల్పడుతున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ, ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలతో త్వరలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి ఒక ప్రతినిధి బృందాన్ని పంపనుంది.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది అమాయక పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడిని ఖండిస్తూ యూఎన్ఎస్సీ విడుదల చేసిన ప్రకటనలో టీఆర్ఎఫ్ పేరును చేర్చకుండా పాకిస్థాన్ అడ్డుకుందని భారత్ తీవ్రంగా ఆరోపించింది. ఈ దాడికి తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకున్నప్పటికీ, పాక్ దౌత్యపరంగా ఉగ్రసంస్థలకు అండగా నిలుస్తోందని ఈ చర్య స్పష్టం చేస్తోందని భారత వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత పుట్టుకొచ్చిన టీఆర్ఎఫ్, లక్షిత హత్యలు, ఉగ్రవాదుల నియామకం, ఆయుధాల అక్రమ రవాణా వంటి అనేక హింసాత్మక కార్యకలాపాలకు

# పవిత్ర హజ్ యాత్ర పూర్వజన్మసుకృతం..




**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 11 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం 11 వ వార్డుకు చెందిన మక్బూల్ మరియు అతని భార్య హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి దంపతులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.వనపర్తి పట్టణం 3 వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రార్ య హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.మాజీ మంత్రి వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్,నందిమల్ల అశోక్, ఇమ్రాన్ బిన్ అలీ, జోహెబ్, అరిప్ పాషా, అలిమ్,నసిమ్ ఖాన్, వాహిద్,ఖలీల్ ఖాదర్ పాషా సయ్యద్ జమీల్ , చిట్యాల రాము, సునీల్ వాల్మీకి, ముదా సార్, తాజా మొల్ సయ్యద్ ఆర్రిఫ్,అజీజ్, ఖాన్ సుగురు వెంకటేష్ నందిమల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## పరమాత్ముడే పాద సేవ చేసుకునే
# గొప్పతనం అమ్మది



**- తల్లిదండ్రులను గౌరవిద్దాం అమ్మను కాపాడుకుందాం**
**- స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 11 (నిజం చెపుతాం)సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాథలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు.పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.

# జేడీ వాన్స్ ఫోన్ కాల్... క్లారిటీ ఇచ్చిన ప్రధాని మోదీ

భారత్, పాకిస్థాన్ మధ్య సోమవారం జరగనున్న కాల్పుల విరమణ చర్చలకు కొన్ని గంటల ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల (యూఎస్ఏ) ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ సంభాషణ, రేపటి చర్చల ప్రాముఖ్యతను మరింత పెంచింది.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రత విషయంలో భారత వైఖరిని జేడీ వాన్స్‌కు నిక్కచ్చిగా తెలియజేశారు. పాకిస్థాన్ వైపు నుంచి ఏదైనా దుందుడుకు చర్య చేపడితే, అందుకు తగిన రీతిలో ప్రతిస్పందించడానికి భారత్ వెనుకాడబోదని ఆయన స్పష్టం చేశారు. తమ సంయమనాన్ని బలహీనతగా పరిగణించవద్దని, దేశ సార్వభౌమత్వం, భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని మోదీ పేర్కొన్నట్లు తెలిసింది. ముఖ్యంగా, ఉగ్రవాదం విషయంలో భారత్ ఏమాత్రం ఉపేక్షించబోదని ఆయన తేల్చిచెప్పారు.గతంలో కూడా, కశ్మీర్ అంశంపై, ప్రత్యేకించి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) విషయంలో ప్రధాని మోదీ తమ ప్రభుత్వ వైఖరిని అనేకసార్లు స్పష్టం చేశారు. పీఓకే పూర్తిగా భారతదేశ అంతర్భాగమని, ఈ విషయంలో ఎలాంటి చర్చలకు తావులేదని, ఎవరి మధ్యవర్తిత్వం కూడా అవసరం లేదని అమెరికాకు పరోక్షంగా సూచించారు. పీఓకేను శాంతియుతంగా భారత్‌కు అప్పగించడం ఒక్కటే పాకిస్థాన్ ముందున్న మార్గమని మోదీ గతంలోనే దృఢంగా ప్రకటించిన విషయం విదితమే.భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించడం గమనార్హం. ఈ పరిణామాల అనంతరం కూడా, పాకిస్థాన్ నుంచి ఎలాంటి దుశ్చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్'ను కొనసాగించనున్నట్లు స్పష్టం చేసింది.

# అంగరంగ వైభవంగా లక్ష్మి నరసంహస్వామి కళ్యాణం







వేములవాడ,మే 11, (నిజం చెపుతాం)వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ బూనీల సహిత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం .స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి.పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు,రాచకొండ రామాచార్యులు సంధ్యారాణి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించగా రాజన్న ఆలయ అర్చకులు విజయ సింహాచారి,రామకృష్ణ చారి హర్షవర్ధనా చారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు.కరీంనగర్ లోని సప్తగిరి కాలనీకి చెందిన (కోదండ రామాలయం) సజ్జప్ప కళాక్షేత్రం,సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీవారి నాట్య (నృత్యాలు) అందరినీ అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే వారిని అభినందించి సన్మానించారు.నాంపల్లి గుట్టపై ఐదు రోజులపాటు జరిగే కళ్యాణ మహోత్సవానికి దాతలుగా తోపుచెర్ల శ్రీనాథ్ స్వాతి దంపతులు.. వరంగల్ కు చెందిన వాస్తవ్యులు వ్యవహరించారు. (ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉంటున్నారు.)భక్తుల దాహార్తిని తీర్చేందుకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి జల ప్రసాదం పేరిట రాసమడుగు నర్సింగారావు ముస్తాబాద్ వారు అందజేశారు. భక్తుల సౌకర్యార్థ ఆలయం మెట్ల వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్,అశోక్,ఈఈ రాజేష్,డిఈ మహిపాల్ రెడ్డి,సూపరిడెంట్లు వెంకటరాజు,పూజిత,నాంపల్లి గుట్ట ఆలయ ఇన్చార్జి నరేందర్ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో సుమారు 1500 పైగా భక్తులు పాల్గొనగా కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రభుత్వ విప్ కామెంట్స్...

- అంగరంగ వైభవంగా లక్ష్మి నరసంహస్వామి కళ్యాణం నేడు నిర్వహించారు..
- గత కొన్ని సంవత్సరాలుగా స్వామీ వారి కళ్యాణ మహోత్సవం
- మన సనాతన ధర్మాన్ని కపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.
- స్వామీ వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి.
- లక్ష్మి నరింహస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే పనులు రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి నిర్విఘ్నులు తలెత్తకుండా ఉండాలి.
- నాంపల్లి గుట్టపై కళ్యాణం సందర్భంగా ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.పోలీస్ సిబ్బంది మెడికల్ డిపార్ట్మెంట్ హెల్త్ క్యాంప్ ఫైర్ ఇంజన్ డిపార్ట్మెంట్ సిబ్బందిని మెచ్చుకున్నారు.

# బీసీ చైతన్య వేదిక స్టేట్ ప్రెసిడెంట్‌గా వంగ అరుణ్ కుమార్ గౌడ్..






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 11 (నిజం చెపుతాం) బీసీ చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గా వంగ అరుణ్ కుమార్ గౌడ్ నియమించినట్లు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరపల్లి శ్రీనివాస్ తెలిపారు.హైదరాబాద్ బిసి సాధికారత సంస్థ భవన్లో బీసీ చైతన్య నివేదిక తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలను చైతన్య పరచి బలమైన బీసీ ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. మన ఉద్యమాల ద్వారా హక్కుల ఆత్మగౌరవం స్వయం పాలన సాధ్యమవుతుందని, బీసీలు సామాజికంగా విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలని అందుకోసం ఐక్యత ఉద్యమాల ద్వారానే సాధ్యమని ఆయన తెలిపారు. ఇటీవల ఏప్రిల్ 30వ తేదీన కేంద్ర ప్రభుత్వం జనగణలో బిసి కుల గణన చేస్తామని ప్రకటించడానికి బీసీ చైతన్య వేదిక స్వాగతిస్తుంది. అలాగే కులగణన సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్లో బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ కోసం చట్టం వెంటనే చేయాలని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రంలో రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి చేతులు దులుపుపోకుండా 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి అలాగే ప్రభుత్వం కాంట్రాక్టు వర్క్స్ కూడా 42% రిజర్వేషన్ బీసీలకు చట్టం చేయాలి కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు బడ్జెట్లో 42 శాతం నిధులు కేటాయించి అలాగే అన్ని నామినేటెడ్ పదవులలో బీసీలకు 42 శాతం ఇచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు తెలిపారు కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేసింది అందులో కూడా బీసీ మహిళలకు సపరేట్ కోట కావాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇటీవల మహాత్మ జ్యోతిబాపూలే సినిమా వస్తే సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపనీయం బహుజనులందరూ కుటుంబ సమేతంగా మహాత్మ పులే సినిమాను విక్షించాలని పిలుపునిచ్చారు. ఈరోజుకు చరిత్రలో గొప్ప రోజు 1888 మే 11వ తేదీన 5 లక్షల మంది ప్రజలు కరతల ధ్వనుల మధ్య జ్యోతిబాపూలేకు మహాత్మా బిరుదు ఇచ్చారు. ఇప్పటికీ ఎప్పటికీ జ్యోతిబాపూలే ఒక్కడే నిజమైన మహాత్ముడు. మహాత్మ జ్యోతిబాపూలే మాత సావిత్రిబాయి పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ప్రధానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక స్టేట్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించిన జాతీయ అధ్యక్షులు వీరపల్లి శ్రీనివాస్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి సింధు నాగేశ్వర రావు యాదవ్, తన్నీరు రమణయ్య, ఉమామహేశ్వర రావు, అక్కల బాబుగౌడ్, జన జ్వాల రాధాకృష్ణ, ఇంద్రవెల్లి రమేష్, సత్యనారాయణ, బాలునాయక్,రేణుక దీపదేవి, ధనుంజయ చారి, వాసంశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- డిస్టిక్ కమిషన్ మీడియేటర్ మెంబర్ గోపాల్ నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 11 (నిజం చెపుతాం)గవర్నమెంట్ ఎంబిహెచ్ఎస్ మహబూబ్ నగర్ స్కూల్ లో 1999,2000 చదువుకున్న విద్యార్థులు చదువు చెప్పిన ఉపాధ్యాయులను జ్ఞాపకంచేసుకుంటు సాల్వాలు మెమోథోల తో సన్మానం చేసి ఆశీస్సులు పొందడం జరిగింది. విద్యార్థుల్లో ఆర్మీ లో పనిచేసే ఒక విద్యార్థి కాశ్మీర్ ప్రాంతం నుండి ఈ ఈ కార్యక్రమానికి ఆ విద్యార్థి రావడం ఉపాధ్యాయులకు ఎంతో ఆనందదాయకంగా ప్రభుత్వ పాఠశాల లో చదివి కాశ్మీర్లో ప్రాంతం లో ఆర్మీ సేవ చేస్తున్నందుకుఆ విద్యార్థికి ఉపాధ్యాయులు అందరూ ఆశీస్సులు ఇస్తూ బ్యాచ్ విద్యార్థులు వాళ్లు ఎంతో సంతోషపడి ఆర్మీ స్టూడెంట్ కు గౌరవించడం జరిగింది. అనేక మంది విద్యార్థులు తల్లిదండ్రులను . బంధువులను ప్రేమించాలని పిల్లలను చక్కని సంస్కారంతో చదువు నేర్పించాలని ఉపాధ్యాయుల బ్లెస్సింగ్ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయం చేసి మంచి భోజనం చేయించారు మరియు ఉపాధ్యాయులకు అందరిని ఒకే వేదిక పైకి కూర్చో పెట్టినందుకు విద్యార్థులు అందరికీ ఉపాధ్యాయులు ఆశీస్సులు ఇచ్చారు. మంచి విద్యార్థులుగా ఈ బ్యాచ్ ను టీచర్స్ గౌరవించారు.



# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు...

**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 11 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం అచ్యుతాపురం గ్రామంలో రైతులను ఉద్దేశించి భూభారతి చట్టం గురించి రైతులకు వివరిస్తున్న డిప్యూటీ లీగల్ డిఫెన్స్ ఉత్తరయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పర చట్టాలపై అవగాహన కల్పిస్తూ క్రీడాకారులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థల పట్ల అప్రమత్తంగా ఉండి మానసిక దృఢ సంకల్పం తో జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని పేర్కొన్నారు.నేటి సమాజం లో డ్రగ్స్ మహమ్మారి ని నిర్మూలించేందుకు టోల్ ఫ్రీ నంబర్:1908 కు సంప్రదించాలని కోరారు.అదే విధంగా 18 సం,, లోపు బాలురు ఇతరత్ర న్యాయ పరమైన సమస్యల పట్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం ను పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఉత్తరయ్య,లీగల్ సర్వీసెస్ పారాలిగల్ వాలంటీర్లు బంకల రవి, దయాకర్, తిరుపతి, పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో వర్గాలు తయారు చేస్తే.. సహించేది లేదు..

-చీమలమర్రి మురళీకృష్ణ...

చర్ల మే 11 (నిజం చెపుతాం)భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి కి మరి కొంత మంది నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమలమర్రి మురళి కృష్ణ అన్నారు పేర్కొన్నారు.ఆదివారం జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడు తూ పార్టీ శ్రేణులను కలుపుకొని మండలంలో పార్టీని బలోపేతం చేయవలసిన మండల అధ్యక్షుడు పదవిలో ఉన్న వ్యక్తి గ్రూపు రాజకీయాలు చేస్తూ భద్రాచలం నియోజకవర్గం న్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు దీనిని ఆ పార్టీ పలువురు నాయకులు ముక్తకంఠంతో ఖండించారు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని నచ్చి పార్టీలో చేరిన వారిని వలస నాయకులు అనడం తగదని హితవు పలికారు ప్రభుత్వ పథకాలు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తే సరిపోతుందా లేక పేదవారిని గుర్తించి ఇవ్వాళ అని ప్రశ్నించారు? కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెప్పిన వారికి ఇస్తే సరిపోతుందా అని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే ఆదేశాలమేరకు పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తమకు వచ్చినవారికి ఇస్తే ఎమ్మెల్యే



మంచివాడు? లేదంటే చెడ్డవాడా?అని అన్నారు.ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఒకే కుటుంబాన్ని ఉన్న కాంగ్రెస్ పార్టీని వర్గాలు గా తయారు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు ఇప్పటికైన ప్రతి పేదవాడి పథకాలు చేరేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుమార్ రాజా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపూడి భాస్కరరావు పోలిన లంక రాజు.మమ్మనేని అరవింద్.బ్రహ్మనందరెడ్డి. ఆలం ఈశ్వర్.బోళ్ళ వినోద్. తదితరులు పాల్గొన్నారు

# మరోసారి భారత్-పాక్ డీజీఎంఓల కీలక చర్చలు

సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు హాట్‌లైన్ ద్వారా ఈ చర్చలు ప్రారంభమవుతాయని అధికార వర్గాలు వెల్లడించాయి. తొలుత ఈ కీలక సమావేశం ఓ తటస్థ వేదికలో జరుగుతుందని భావించినప్పటికీ, హాట్ లైన్ ద్వారా నిర్వహించాలని తాజాగా నిర్ణయించారు.ఇటీవల ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ అవగాహన ఒప్పందాన్ని కొనసాగించడం, సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని తగ్గించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో డీజీఎంఓలు దృష్టి సారించనున్నారు. శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకోనున్నారు.గత శనివారం మధ్యాహ్నం 3.35 గంటల సమయంలో పాకిస్థాన్ డీజీఎంఓ, భారత డీజీఎంఓతో హాట్‌లైన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని తక్షణమే అమలులోకి తీసుకురావాలని పాకిస్థాన్ ప్రతిపాదించినట్లు తెలిసింది. దీనికి భారత్ కూడా సానుకూలంగా స్పందించడంతో, శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. అయితే, ఈ ఒప్పందం కుదిరిన కొద్ది గంటల్లోనే పాకిస్థాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజా డీజీఎంఓల సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ప్రభుత్వ నిర్ణయాలకు ఉద్యోగులను నిందించొద్దు

ఈ తరుణంలో ఆయనకు పలువురు రాజకీయ నాయకుల నుంచి మద్దతు లభిస్తోంది.ఆపరేషన్ సిందూర్ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విక్రమ్ మిస్రీ ప్రభుత్వ వైఖరిని సమర్థవంతంగా ప్రపంచానికి తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై వస్తున్న ట్రోలింగ్‌ను ఉద్దేశిస్తూ అసదుద్దీన్ ఒవైసీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "విక్రమ్ మిస్రీ ఎంతో నిబద్ధతగల, నిజాయతీపరుడైన, కష్టపడి పనిచేసే దౌత్యవేత్త. మన దేశం కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారు. మన ప్రభుత్వ ఉద్యోగులు కార్యనిర్వాహక వర్గం ఆదేశాల మేరకు పనిచేస్తారనేది గుర్తుంచుకోవాలి. కార్యనిర్వాహక వర్గం లేదా దేశాన్ని నడిపే ఏ రాజకీయ నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు వారిని నిందించకూడదు" అని ఒవైసీ స్పష్టం చేశారు.ఢిల్లీలోని హిందూ కళాశాల, జంషెడ్‌పూర్‌లోని ఎక్స్ఎల్ఆర్ఐ పూర్వ విద్యార్థి అయిన మిస్రీ ఇండియన్ ఫారిన్ సర్వీస్‌లో చేరడానికి ముందు కొంతకాలం ప్రకటనల రంగంలో పనిచేశారు. విదేశాల్లోని పలు భారత రాయబార కార్యాలయాల్లోనూ, ప్రధానమంత్రి కార్యాలయంలోనూ ఆయన సేవలందించారు. గత ఏడాది జులైలో విదేశాంగ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.'ఆపరేషన్ సిందూర్' ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వం నిర్వహించిన మీడియా సమావేశాల్లో విక్రమ్ మిస్రీ వ్యవహరించిన తీరు, పదజాలం, పాకిస్థాన్ వ్యాఖ్యలకు దీటైన సమాధానాలు ఇవ్వడంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి.

# తూటాకు తూటానే సమాధానం ఇవ్వాలంటూ ప్రధాని మోదీ ఆదేశాలు

సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించేది లేదని, వారి కాల్పులకు దీటైన జవాబు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాయుధ బలగాలకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. 'తూటాకు తూటానే సమాధానం' అనే రీతిలో ప్రతిస్పందన ఉండాలని స్పష్టం చేసినట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ తన కథనంలో పేర్కొంది. ఏఎన్ఐ కథనం ప్రకారం... "అక్కడి నుంచి ఒక తూటా పేలితే, ఇక్కడి నుంచి బాంబు వెళ్లాలి. సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం కాల్పులకు తెగబడితే, భారత బలగాలు మిస్సైళ్లతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి. వారు కాల్పులు ప్రారంభిస్తే, మనం రెట్టింపు స్థాయిలో కాల్పులు జరపాలి. వారు దాడి చేస్తే, మనం మరింత శక్తివంతంగా ప్రతిదాడి చేయాలి" అని ప్రధాని స్పష్టం చేశారు.ప్రధాని మోదీ ఆదేశాలతో భారత సాయుధ బలగాలు సరిహద్దుల్లో ఎలాంటి దుస్సాహసానికైనా దీటుగా బదులిచ్చేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నాయి. పీఓకేపై భారత్ వైఖరి, ఆపరేషన్ సింధూర్ కొనసాగింపు వంటి పరిణామాలు పాకిస్థాన్‌కు స్పష్టమైన సందేశాన్ని పంపుతున్నాయి.

# పార్లమెంటు సమావేశానికి రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్

ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజలు, వారి ప్రతినిధులు ఈ విషయాలపై చర్చించడం చాలా ముఖ్యం. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో మనందరి సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఈ డిమాండ్‌ను మీరు తీవ్రంగా, వేగంగా పరిశీలిస్తారని విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు.అటు, తాను గత ఏప్రిల్ 28న కూడా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డీసీ నుంచి, ఆ తర్వాత భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత ఇప్పటికే మీకు తెలియజేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా నేను ఈ అభ్యర్థనకు మద్దతు ఇస్తున్నాను. మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అని ఖర్గే పేర్కొన్నారు.ఇదిలావుండగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించడం గమనార్హం. "అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇరు దేశాలు విజ్ఞత ప్రదర్శించినందుకు అభినందనలు" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఇరు దేశాల నాయకత్వాలను అభినందించారు. అయితే కాల్పుల విరమణ ప్రకటనల్లో భారత్ ఎక్కడా ట్రంప్ పేరును గానీ, అమెరికాను గానీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

# పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదన్న మోదీ

త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ, ఆపరేషన్ సిందూర్ కొనసాగింపుపాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిస్పందించాలని ప్రధాని మోదీ త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "పాకిస్థాన్ ఒక్క తూటా పేలిస్తే, మీరు క్షిపణితో సమాధానం చెప్పండి" అంటూ సాయుధ బలగాలకు ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, పాక్ దుందుడుకు చర్యలకు పాల్పడితే భారత్ దాడులు చేయడం ఖాయమని ప్రధాని హెచ్చరించారు.ఈ మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) సహా త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పీవోకే విషయంలో అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం పంపడంతో పాటు, పాకిస్థాన్‌కు గట్టిగా బదులివ్వాలని సైనిక దళాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

### మధ్యవర్తిత్వంపై పరోక్ష వ్యాఖ్యలు..

గతంలో పీవోకే విషయంలో అవసరమైతే మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, అది తమ అంతర్గత వ్యవహారమని, దానిని పాకిస్థాన్ తమకు అప్పగించాల్సిందేనని ప్రధాని మోదీ తాజా వ్యాఖ్యలతో పరోక్షంగా స్పష్టం చేశారు. దీంతో ఈ వివాదంలో మూడో పక్షం జోక్యానికి ఆస్కారం లేదనే సంకేతాలను భారత్ పంపినట్లయింది.గతంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగి, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ దాన్ని ఉల్లంఘించిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌ను పూర్తిగా విశ్వసించలేమని, అందుకే 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యలు కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందని భారత ఆర్మీ వర్గాలు గతంలోనే సూచించాయి. ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రధాని మోదీ వ్యాఖ్యలు పాకిస్థాన్‌కు స్పష్టమైన హెచ్చరికగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# కాల్పుల విరమణ : నిన్నటి కథల నిజానిజాలు

భారత్–పాకిస్తాన్ మధ్య పరాకాష్టకు చేరిన సాయుధ ఘర్షణపై అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొదట ఈ విషయం ప్రకటించగా విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ధృవపర్చారు. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల విభాగం అధిపతులు మాట్లాడుకుని సంపూర్ణంగా, తక్షణమే దీన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటన వెలువడింది. అమెరికా హర్షించింది. అయితే తమ షరతుల మేరకే కాల్పుల విరమణ జరుగుతున్నట్టు భారత ప్రధాని మోడీ చెప్పారని ఆయనను కలిసిన ప్రతినిధులు వెల్లడించారు. ఇది ఏ మేరకు పూర్తిగా అమలవుతుందన్న దానిపైనా సందేహాలు కొనసాగుతున్నా ఒక కీలక ఘట్టం ముగిసినట్టుగా చెబుతున్నారు. మూడో దేశం ముచ్చటే లేదని మాట్లాడిన ఇండియా ఎందుకు అంగీకరించిందన్న దానిపైనా అనేక కథనాలు వస్తున్నాయి. ఏమైనా పహల్గాంలో టెర్రరిస్టుల ఘాతుక హత్యాకాండకు ప్రతిస్పందనగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేసిన దాడులు, దానికి ప్రతీకారంగా మళ్లీ పాక్ మన సరిహద్దుల్లో సాగించిన కాల్పుల్లో మరణాలు తీవ్ర పరిస్థితికి దారితీశాయి. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల సంఘపరివార్ అనుకూల శక్తులు, అంతర్జాతీయ సామ్రాజ్యవాద సమాచార మీడియా, సంచలనాల కథకులు వారి వారి పద్ధతుల్లో నడిపించిన ప్రచారాల తీరు అర్థమవుతుంది. సమయం సందర్భాలతో నిమిత్తం లేకుండా ఇలా జరగాలని, ఇలా జరగలేదని నిర్దేశించే యాంత్రికత, వివిధ శక్తుల పాత్ర, అంతర్జాతీయ ప్రభావం, ఆయుధ సంపత్తి గురించి కూడా అనేక అర్థసత్యాలు, అవాస్తవాలు తెలుస్తాయి. 1. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల కుట్ర చాలా తీవ్రమైంది, అమానుషత్వం నిండింది. జమ్ము కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొనకుండా, సామాన్య ప్రజా జీవితం పునరుద్ధరణ జరగకుండా అడ్డుకోవడం పాక్ ప్రేరిత శక్తుల మొదటి పథకం. దేశ ప్రజల మధ్య మతాలవారీగా చిచ్చు పెట్టడం ఎందుకు? గతంలోనూ ఉరి, బాల్కోట్ సైనిక కేంద్రాలపై ఉగ్రవాద దాడులు, దానికి ప్రతి చర్యలు జరక్కపోలేదు. కానీ ఇక్కడ పనిగట్టుకుని పథకం ప్రకారం నిరాయుధులైన నిస్సహాయ యాత్రికులను దుర్మార్గంగా కాల్చి చంపారు. దేశంపై జరిగిన ఈ దాడిని ఒక మతంపై దాడిగా పక్కదోవ పట్టించేందుకు వారు పాచిక వేశారు. ఈ టెర్రరిస్ట్ శక్తులకూ, వాని వెనకనున్న పాకిస్తాన్ సైనిక కూటమికి పాఠం చెప్పడం తప్పనిసరి. 1980లో ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రగతిశీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్రలు మొదలైనప్పటి నుంచి పాకిస్తాన్ రకరకాల ఇస్లామిక్ తీవ్రవాద శక్తులకు శిక్షణా కేంద్రంగా మారిపోయింది. ఎక్కడో ఒకచోట ఈ కుట్రలకు ప్రతి చర్య తప్పనిసరి. వారి పాత్ర నిర్ధారించే సాక్ష్యాధారాలు సేకరించటం అవసరమే అవుతుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని నిరూపించాలంటే సాక్ష్యాలు కావాల్సిందే. 2. పహల్గాం ఘాతుకం తర్వాత దేశంలోనే అన్ని రాజకీయ పార్టీలు టెర్రరిస్టు శక్తులపై తగు చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆ చర్య ఏ రూపంలో ఉండాలన్నది అధికారంలో ఉన్న వారు నిర్ణయిస్తారు తప్ప మిగిలిన వారికి అవకాశం ఉండదు. సామాన్య పౌరులకు హాని జరగకుండా చూడాలని కేంద్రానికి స్పష్టం చేశాయి. ఇప్పటివరకు తాము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశామని మాత్రమే మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఆపరేషన్ సిందూర పేరుతో 9 టెర్రరిస్టు స్థావరాలపై దాడి చేసి వచ్చాక కాశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల వర్షం కురిపించిన పాక్ సైన్యం అనేకమంది ప్రాణాలు బలిగొన్నందుకే మళ్లీ దాడి అవసరమైందని చెబుతున్నది. డ్రోన్ యుద్ధాలు, సరిహద్దు కాల్పులు వీటి చుట్టూనే ఘర్షణలు సాగుతున్నాయి. 3. గతంలో ఏకపక్షంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపి గొప్పగా ప్రచారం చేసుకున్న తీరుకూ ఇప్పుడు మెజారిటీ కోల్పోయిన ఒక ప్రభుత్వం అన్ని పార్టీలకు ఏదో ఒక రీతిలో సమాచారం ఇచ్చి అడుగులు వేయవలసిన పరిస్థితికీ తేడా కళ్ళ ముందు కనిపిస్తుంది. గతంలోని విమర్శల కారణంగానే కేంద్రం ఎంపిక చేసి మరీ సోఫియా ఖురేషిని, అడ్మిరల్ వ్యోమికను కూర్చోబెట్టవలసి వచ్చింది. ఇది పైపై ఎత్తుగడ అనే అభిప్రాయం తప్పు కాకపోయినా మార్పు మాత్రం గమనించ వలసిందే. మృతుడైన నౌకాదళ అధికారి భార్య హిమాన్షి నర్వాల్ మతపరమైన ద్వేషాలు వద్దని చెప్పడం, ఆమెపై ట్రోలింగ్ జరిగిందంటే దేశ ప్రజలలో లౌకికవాద, మత సామరస్య ప్రభావాలు గట్టిగానే పని చేస్తున్నాయని స్పష్టమవుతుంది. మతపరమైన శక్తులను ఖండించటం, ఎదుర్కోవటం ఎంత అవసరమో అకారణ మారణకాండతో కల్లోలం సృష్టించే టెర్రరిస్టు శక్తులను అడ్డుకోవటం కూడా అంత్టే ముఖ్యమని గ్రహించటం అవసరం. 4. టెర్రరిజాన్ని ఒక దెబ్బతో అణచివేయాలంటే సైన్యానికి సర్వాధికారాలు దఖలు పరచాలనే ధోరణి కూడా సరైనది కాదు. సైనిక దళాలు పౌర ప్రభుత్వానికి లోబడి ఉండటం భారతదేశంలో రాజ్యాంగ వరవడి. ఇందుకు భిన్నంగా పాకిస్తాన్‌లో సైనిక కూటమి చెప్పు చేతల్లో నామకార్థపు ప్రభుత్వం నడుస్తుంటుంది. ఈ ఇద్దరినీ ఇస్లామిక్ చాందస శక్తులు ఆడిస్తుంటాయి. ఈ మొత్తం వ్యవస్థ సామ్రాజ్యవాద కూటమి చెప్పుచేతల్లో ఉంటుంది. ఇదంతా విష వలయం. గత ప్రభుత్వాలు మెత్తగా ఉంటే మోడీ మాత్రం చాలా శక్తివంతంగా పాకిస్తాన్‌ను తిప్పి కొడుతున్నారని వందిమాగధులు కీర్తిస్తుంటారు. మరోవైపున సైనిక దళాలతో సమీక్షిస్తూ ఎప్పుడు ఎక్కడ ఎలా ఏ చర్య తీసుకోవాలో వాటికే సర్వాధికారాలు ఇచ్చినట్టు అధికార సమాచారం విడుదలవుతుంది. కానీ అంతిమంగా ప్రభుత్వ నిర్ణయాలు, నిర్దేశాల ప్రకారమే సైన్యం వ్యవహరించాల్సి ఉంటుంది. పాకిస్తాన్ తరహాలో భారతదేశంలో సైన్యం పౌర ప్రభుత్వం సమతుల్యత దెబ్బ తినడానికి ఆస్కారం ఇవ్వకూడదు. 5. ఇక తీవ్రవాదానికి, దాన్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు సమాధానం చెప్పాలంటే ఇజ్రాయిల్ తరహాలో నిర్దాక్షిణ్యంగా దాడి చేయాలని కొంతమంది చెబుతుంటారు. మరీ దారుణంగా గాజాపై ఇజ్రాయిల్ మరణాంతక దురాక్రమణను నమూనాగా తీసుకోవాలనే అవగాహనా రాహిత్యం చూస్తున్నాం. ఇలా వాదించే వారిలో కొందరు విద్యార్థులు కూడా వున్నారు. ప్రజాస్వామ్యం, శాంతి, సహకారం వంటి కనీస విలువలు తెలిసిన వారెవరూ ఇలా మాట్లాడరు. ఇజ్రాయిల్‌తో ఇండియా 40 ఏళ్లకు పైగా ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోకపోవడానికి కారణం%ొ%పాలస్తీనా ప్రజలపై, అరబిక్ భూభాగాలపై దాని దురాక్రమణ, యుద్ధాలు దురంతాలే. ఇండియా వాస్తవానికి అరబ్బులతో సన్నిహితంగా ఉంటూ ఇజ్రాయిల్‌ను దూరం పెట్టింది. అసలు గాజాపై ఇజ్రాయిల్ మారణకాండతో భారతదేశాన్ని పోల్చుకోవడమే అమానవీయం.

# ఉగ్రవాదంపై భారత దృఢ వైఖరికి నిదర్శనమన్న రాజ్‌నాథ్

భారత సాయుధ బలగాలు కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాలపైనే కాకుండా, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలోని కీలక సైనిక స్థావరాలపై కూడా దాడులు చేసి తమ పోరాట పటిమను చూపాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన ప్రకటన చేశారు. లక్నోలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ సంకల్పానికి, మన సాయుధ బలగాల అపార శక్తిసామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' నిలువెత్తు నిదర్శనం. ఉరి దాడుల అనంతరం సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా ఉగ్రదాడి తర్వాత వైమానిక దాడుల మాదిరిగానే, పహల్గామ్ ఘటన అనంతరం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమని ప్రపంచానికి స్పష్టం చేశాం" అని రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని, సాధారణ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన వివరించారు.అయితే, పాకిస్థాన్ దీనికి భిన్నంగా వ్యవహరించిందని, మతపరమైన ప్రదేశాలతో సహా భారతీయ పౌర ప్రాంతాలపై దాడులకు తెగబడిందని ఆయన ఆరోపించారు. "ఇటువంటి దుశ్చర్యలకు ప్రతిగా మన సాయుధ బలగాలు అద్భుతమైన ధైర్యసాహసాలు, వ్యూహాత్మక సంయమనం ప్రదర్శించాయి. శత్రువులకు గట్టి గుణపాఠం చెబుతూ, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండితో సహా పలు పాకిస్థానీ సైనిక స్థావరాలపై దాడులు చేసి దీటుగా స్పందించాయి" అని ఆయన గర్వంగా ప్రకటించారు. ఈ చర్యలతో సరిహద్దులకు ఆవల ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు లేవనే బలమైన, స్పష్టమైన సందేశాన్ని భారత్ పంపిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నవభారతం సరిహద్దులకు ఇరువైపులా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని, ఉగ్రవాదంపై పోరులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు

# తెలంగాణ ఎప్ సెట్-2025 ఫలితాలు విడుదల

మాదాపూర్‌కు చెందిన మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి ఏడో ర్యాంకు పొందారు. బడంగ్‌పేట్‌కు చెందిన బనిబ్రత మాజీ ఎనిమిదో ర్యాంకు, హైదరాబాద్ వాసి కొత్త ధనుష్‌రెడ్డి తొమ్మిదో ర్యాంకు, మేడ్చల్‌కు చెందిన కొమ్మ కార్తీక్ పదో ర్యాంకు సాధించినట్లు అధికారులు వివరించారు.అగ్రికల్చర్ మరియు ఫార్మా విభాగంలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ విభాగంలో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి మొదటి ర్యాంకును సొంతం చేసుకున్నారు. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య రెండో ర్యాంకు సాధించగా, వరంగల్‌కు చెందిన అక్షిత్ మూడో ర్యాంకు పొందారు. కొత్తకోట (వనపర్తి) వాసి సాయినాథ్ నాలుగో ర్యాంకు, మాదాపూర్‌కు చెందిన బ్రాహ్మణి ఐదో ర్యాంకు, కూకట్‌పల్లికి చెందిన గుమ్మడిదల తేజస్ ఆరో ర్యాంకు, నిజాంపేటకు చెందిన అఖిరానందన్‌రెడ్డి ఏడో ర్యాంకు, సరూర్‌నగర్ వాసి భానుప్రకాశ్‌రెడ్డి ఎనిమిదో ర్యాంకు, హైదర్‌గూడకు చెందిన శామ్యూల్ సాత్విక్ తొమ్మిదో ర్యాంకు, బాలాపూర్‌కు చెందిన అద్దుల శశికరణ్‌రెడ్డి పదో ర్యాంకు సాధించినట్లు అధికారులు వెల్లడించారు.